https://trinetnews.com/

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

## తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

4 PM TO 7 PM

సంపుటి: 01 | సంచిక:24 | పేజీలు :02 | వేల:2/రూ | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | బుధవారం, సెప్టెంబర్ 09,2026



# స్పీకర్‌ను దూషించడంపై రేవంత్ ఆగ్రహం

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్ర.. కేసీఆర్‌పై అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలు

- ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధమని వెల్లడి
- బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపారని విమర్శ
- స్పీకర్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదని వ్యాఖ్య

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు. కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శించారు. ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యలు చర్చకు వస్తే తమ గుట్టు రట్టవుతుందనే భయంతోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కుట్రకు తెరతీశారని ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపి సభకు పంపించారని మండిపడ్డారు. ఎక్కడైతే ఈ కుట్రకు తెరలేచిందని ఆరోపించారో.. అదే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి డప్పులు వాయించేందుకు ప్రయత్నిస్తే అక్కడ శుద్ధీకరణ చేశారని రేవంత్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే నిరసనలో పాల్గొన్న మైదానాన్ని శ్రీరామసేన శుద్ధీకరణ చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటన తెలంగాణలోనూ చోటుచేసుకుందని వ్యాఖ్యానించారు. స్పీకర్ స్థానాన్ని అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని సీఎం పేర్కొన్నారు. సభలో సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజాసమస్యలపై చర్చకు సహకరించాలని కోరారు.

# సొంత మహిళా ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నేతలే తోసేశారు: మంత్రి సీతక్క సంచలన ఆరోపణ

**అసెంబ్లీ ఘటన వివాదంలో కొత్త కోణం**

**సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలను తోసేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఆరోపణ**

**గాయపడిన మహిళా పోలీసులను పరామర్శించిన సీతక్క**

**సీతక్క విడుదల చేసినవి మార్ఫింగ్ ఫొటోలంటూ బీఆర్ఎస్ ఎదురుదాడి**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల్లో బుధవారం మరో కీలక మలుపు చోటుచేసుకుంది. సొంత పార్టీకి చెందిన కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ తోటి మహిళా సభ్యుల పట్ల అమర్యాదగా ప్రవర్తించారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సంచలన ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను కూడా ఆమె మీడియాకు విడుదల చేశారు. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మిలను వారి పార్టీకే చెందిన ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి వెనుక నుంచి నెట్టేశారని సీతక్క ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలను పక్కకు తోసేసి గంగుల కమలాకర్ ముందుకు వెళ్లడం సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పురుష ఎమ్మెల్యేలు ఇలా దురుసుగా ప్రవర్తించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆమె ప్రశ్నించారు. గత సోమవారం నల్ల చొక్కాలు ధరించి నిరసన తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అసెంబ్లీ గేటు వద్ద అడ్డుకున్న సమయంలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. తమ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు చేయి చేసుకున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుండగా, తాజాగా మంత్రి సీతక్క చేసిన ఆరోపణలు ఈ వివాదాన్ని మరో మలుపు తిప్పాయి. మరోవైపు, విధులకు ఆటంకం కలిగించడం, మహిళా పోలీసుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటి అభియోగాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలపై పోలీసులు ఇప్పటికే రెండు కేసులు నమోదు చేశారు. కొందరు ఎమ్మెల్యేలు తమ ఎదుట చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా నిలబడ్డారని, తమను నెట్టివేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఓ మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క, బీఆర్ఎస్ నేతల దాడిలో గాయపడిన మహిళా పోలీసు సిబ్బందిని పరామర్శించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను తమ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఆమె స్పష్టం చేశారు. కాగా, మంత్రి సీతక్క విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినవని, అవి ఏఐ-జనరేటెడ్ అని బీఆర్ఎస్ నేతలు



కొట్టిపారేశారు.



# తిరుమల పర్యటనలో ఉన్న మల్లారెడ్డిని కూడా సస్పెండ్ చేశారు : తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫైర్

**- సభలో లేని వారిని కూడా సస్పెండ్ చేశారంటూ తలసాని మండిపాటు**

**- 22-ఏ వంటి అంశాలపై చర్చ జరగకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపాటు**

**- స్పీకర్ గడ్డం ప్రసాద్ అంటే తమకు ఎంతో గౌరవం ఉందని వ్యాఖ్య**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ వేటుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని తీవ్రంగా అభాసుపాలు చేస్తోందని, ప్రజా సమస్యలు, కీలకమైన జీవో 97, 22-ఏ వంటి అంశాలపై చర్చ జరగకుండా తప్పించుకునేందుకే విపక్ష సభ్యులను సస్పెండ్ చేస్తోందని ఆరోపించారు. సభకు రాకుండా తిరుమల పర్యటనలో ఉన్న మల్లారెడ్డితో పాటు, సభలో లేని పద్మారావు గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, కేటీఆర్, గంగుల కమలాకర్ పేర్లను కూడా సస్పెన్షన్ జాబితాలో చేర్చడం శాసనసభా చరిత్రలోనే హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి చదివిన జాబితా ఒకటైతే, స్పీకర్ ప్రకటించిన పేర్లు మరో విధంగా ఉన్నాయని తప్పుబట్టారు. తెలంగాణ సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ చావును కోరుకుంటూ వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేపై ఎలాంటి సస్పెన్షన్ వేటు వేయకుండా సభలోనే కూర్చోబెట్టుకున్నారని విమర్శించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ అంటే బీఆర్ఎస్‌కు ఎంతో గౌరవం ఉందని, ఆయనపై గౌరవంతోనే నాడు స్పీకర్ ఎన్నికలో అభ్యర్థిని కూడా నిలబెట్టలేదని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ నాయకులు నిత్యం 'దళిత స్పీకర్' అని వర్ణీకరిస్తూ ఆయన ఇమేజ్‌ను డ్యామేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఏఐ ఫేక్ ఫొటోలతో బీఆర్ఎస్ నేతలను నెగెటివ్‌గా వైరల్ చేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళుతుంటే తమ నేతలను అరెస్ట్ చేయడం, జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని తలసాని ధ్వజమెత్తారు.

## బంగ్లాదేశ్ సైనిక విన్యాసాల్లో పేలిన చైనా తయారీ ట్యాంక్.. ఇద్దరు సైనికులు మృతి

ఢాకా: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09


బంగ్లాదేశ్‌లో సైనిక విన్యాసాల సందర్భంగా ఆ దేశ ఆర్మీ వినియోగిస్తున్న చైనా తయారీ ట్యాంక్ పేలింది. ఈ సంఘటనలో ఇద్దరు బంగ్లాదేశ్ సైనికులు మరణించారు. మరో సీనియర్ ఆర్మీ అధికారి గాయపడ్డారు. ఆయనను మిలిటరీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. (జప్త్రఅఖ-ఝనవ ఖఅని వఇజూశ్రీశీసవం) బుధవారం చట్టోగ్రామ్‌లోని హథజారి ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో బంగ్లాదేశ్ ఆర్మీ సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ సందర్భంగా చైనాకు చెందిన టైప్ 59 ట్యాంక్ నుంచి ఫైరింగ్ చేశారు. అయితే ఈ సంఘటనలో ఆ యుద్ధ ట్యాంక్ పేలిపోయింది. అందులో ఉన్న ఇద్దరు బంగ్లాదేశ్ సైనికులు మరణించారు. మరో ఆర్మీ అధికారి తీవ్రంగా గాయపడ్డారు.

## తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త.. కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

- దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్‌కు గ్రీన్ సిగ్నల్
- అరక్కోణం-రేణిగుంట మధ్య 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం
- మూడు ప్రాజెక్టుల కోసం రూ. 10,021 కోట్లు కేటాయింపు
- ఏపీ, తెలంగాణలో రైల్వే సామర్థ్యం పెంచడమే లక్ష్యం



రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం, తెలంగాణలోని ఘట్‌కేసర్-కాజీపేట సెక్షన్‌లో నాలుగో లైను నిర్మాణానికి ఆమోదం లభించింది. 110 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ. 2,419 కోట్లు అవుతుందని అంచనా ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగే అరక్కోణం-రేణిగుంట మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# జపాన్‌లో భారీ వరదలు..

## ఆసియా గేమ్స్‌కు ముప్పు.. అథ్లెట్స్ తరలింపు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

జపాన్‌లో జరగబోతున్న ఆసియా గేమ్స్‌కు భారీ వర్షాలు, వరద ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే అక్కడ అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. గేమ్స్ జరిగే నగోయా ప్రాంతంలో కూడా వర్షాలు పడుతుండటంతో అథ్లెట్లను ఇక్కడి నుంచి అత్యవసరంగా మరో చోటుకు తరలించారు. దీంతో రాబోయే రోజుల్లో కూడా వర్షాలు పడితే.. ఆసియా గేమ్స్ నిర్వహణే కష్టతరమవుతుంది. దీంతో ఈ గేమ్స్ నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. జపాన్‌లోని నగోయా పట్టణంలో ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్నాయి.ఇందుకోసం వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులు ఇప్పటికే జపాన్ చేరుకున్నారు. కొన్ని గేమ్స్‌కు సంబంధించిన పోటీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అనేక దేశాలకు చెందిన అథ్లెట్లు జపాన్ చేరుకుంటున్నారు. 36 క్రీడలకు సంబంధించిన 503 మంది అథ్లెట్లు ఇందులో పాల్గొంటున్నారు. వీరిలో 269 మంది పురుషులు, 234 మంది స్త్రీలు ఉన్నారు. ఆసియా క్రీడలకు వేదిక కానున్న నగోయా పట్టణంలో ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్నాయి. మంగళవారం ఒక్క గంటలోనే 104 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.



# అమ్మాయిల మీద ఎట్లా చేయి వేస్తర్ సార్..

## రాయదుర్గం ఆందోళనలో పాలిటెక్నిక్ విద్యార్థులు..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

పాలిటెక్నిక్ విద్యను కనుమరుగు చేసేందుకు, విద్యార్థుల భవిష్యత్‌ను ఆగం చేసేందుకు రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన +ూ 97పై ఆందోళన కొనసాగుతోంది. పాలిటెక్నిక్ విద్యార్థులు +ూ 97 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎక్కిడకక్కడ రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. కాలేజీలకు వెళ్లకుండా రోడ్ల మీదికొచ్చి తమ భవిష్యత్‌ను ఆగం చేయొద్దని వేడుకుంటున్నారు.రాయదుర్గం వద్ద నిరసన తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. విద్యార్థులను అరెస్ట్ చేసే క్రమంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా.. అరెస్ట్ చేసి ఈడ్చుకెళ్లారు. దీంతో విద్యార్థులు ఇదేం రాజ్యం ఇదేం రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు. అమ్మాయిల మీద ఎట్లా చేయి వేస్తర్ సార్.. ఎట్లా కొడతరు అంటూ విద్యార్థులు ఫైర్ అయ్యారు.



# మరో పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్..

## వచ్చే ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ప్రారంభం..!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు.గతంలో కూడా అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించారు. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజులపాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది. ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు.ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి. మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్లపాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతోపాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్ మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.ూ' తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.



# మార్ఫింగ్ ఫోటోలపై చర్యలు తీసుకోవాలని

# బీఆర్ఎస్ ప్రతినిధుల ఫిర్యాదు



హైదరాబాద్ : ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పోలీసులపై దాడులకు పాల్పడ్డారం టూ సోషల్ మీడియా, ఆయా పత్రికల్లో వచ్చిన ఫోటోల మార్ఫింగ్ పై చట్టరిత్యా తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు బుధవారం డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐ మార్ఫింగ్ ఫోటోలతో ఈ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని , తమపై దాడి జరిగిందని , చర్యలు తీసుకోవాలని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ చావుకోరిన వీర్లపల్లి శంకర్ పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ మహిళ నాయకురాళ్లతో పోలీసులు వ్యవరించిన తీరు గర్హనీయమని పేర్కొన్నారు. కేసీఆర్ ఫార్మ్ హౌస్ దాడికి యత్నించిన ఎమ్మెల్యేలు కార్యకర్తలపై కేసులు నమోదు చేయాలని కోరారు.కేసీఆర్ ఇంటికి కాంగ్రెస్ నాయకులు వెళ్లడం వల్లనే ఆ స్థలం అపవిత్రమైందని, దళితుల వల్ల కాదని స్పష్టం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తున్నారని విమర్శించారు . ప్రజా సమస్యలపై చర్చించాల్సిన విలువైన సమయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని మండిపడ్డారు.

# 17 నుంచి ఉద్యమకారుల ఓదార్పు యాత్ర..

# సంఘీభావం తెలిపిన ఆటోడ్రైవర్లు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

హనుమకొండ చౌరస్తా: ఈ నెల 17 నుంచి ప్రముఖ న్యాయవాది, ఉద్యమ నేత, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ల రవికుమార్ ఉద్యమకారుల ఓదార్పు యాత్రను చేపడుతున్నారు. తాడు , టీ ఆటో డ్రైవర్స్‌జాక్ ఈ యాత్రకు సంఘీభావాన్ని ప్రకటించాయి. హనుమకొండ కాకతీయకాలనీలోని తెలంగాణ ఉద్యమకారుల ఆఫీసులో తాడు ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఓదార్పు యాత్ర పోస్టర్లను గుడిమళ్ల రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం టీ ఆటోడ్రైవర్స్?? జాక్ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుడు, ఆటో డ్రైవర్ల ఆత్మబంధు గుడిమళ్ల రవికుమార్ ఉద్యమకారుల ఓదార్పు యాత్రకు టీ ఆటోడ్రైవర్స్?జాక్ పక్షాన సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. తాడు రాష్ట్ర నాయకులు ఇమ్మడిశెట్టి రాజు తాడు పక్షాన ఓదార్పు యాత్రకు సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారుఈ సందర్భంగా గుడిమళ్ల రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90 శాతం ఆటో డ్రైవర్లు?తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 700 రోజులు బంద్ చేశారని అన్నారు. 22 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారు. అనేకమందిపై పోలీస్ కేసులు నమోదయ్యాయి. అనేక మందికి గాయాలయ్యాయి. సకల జనుల సమ్మెకు సైరన్ 2011, ఆగస్టు 1న సైరన్ మోగించింది ఆటో డ్రైవర్లే అని గుర్తుచేశారు. ఉద్యమకారులైన ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో ఓదార్పు యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో 1969 తొలి దశ ఉద్యమ కారులు హనుమాండ్లు, సాంబయ్య, ఉద్యమకారులు గోపన బోయిన రాజు, జక్కుల స్వామి యాదవ్, మేకల రవీందర్, గౌని రాజు, బరిగెల కృష్ణ మూర్తి, మాషికే కరుణాకర్, సిరికొండ సదానందం, నూరేళ్ల కుమార్, పెసరు శివ, శివ, ఐలయ్య పాల్గొన్నారు.

# ఉద్యోగుల చలో హైదరాబాద్‌కు

# అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికం

## : మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ : ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు09

ఈ నెల 10వ తేదీన ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామిక చర్య అని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను భయపెట్టి గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తే అది ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని పేర్కొన్నారు. లక్షలాది మంది ఉద్యోగుల సమస్యలను మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టి, ఇప్పుడు మరో రెండు సంవత్సరాల పాటు ఏమీ అడగొద్దని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఉద్యోగుల చలో హైదరాబాద్‌కు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి సైతం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సభ నిర్వహించుకునేం దుకు అవకాశం కల్పించామని వెల్లడించారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఆరు నెలల్లో ఓపీఎస్ తీసుకొస్తామని, ఆరు నెలల్లో పీఆర్సీ ప్రక్రియ పూర్తి చేసి ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం ఉద్యోగులను మోసం చేయడమేనని అన్నారు.పోలీసు శాఖలో డీఏలు, టీఏలు, ట్రావెలింగ్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ వంటి బకాయిలు ఉన్నాయని, హోంగార్డుల పరిస్థితి కూడా దయనీయంగా ఉందన్నారు. ఆశా వర్కర్లు తమ సమస్యలను ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం, కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని, 42 శాతం ఫిట్‌మెంట్‌తో ప్రారంభించి మొత్తం 75 శాతం ఫిట్‌మెంట్ వరకు ఉద్యోగులకు అందించిన ఘనత గత ప్రభుత్వానిదేనని అన్నారు. సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్ రావు, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యులు సుమిత్రా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నేత భుజంగ రావు , తదితరులు పాల్గొన్నారు.